# కేస్లాపూర్ అభివృద్ధికి రూ.13కోట్లు కేటాయించాలి

వివరాలు 8లో

కేస్లాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు రూ.13కోట్ల నిధులు కేటా యించాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని సచివాలయంలో మంగళవారం కలిసి విన్నవించారు. నియోజకవర్గ పరిధిలో విద్య, వైద్య సమస్యలు పరి ష్కరించడంతో పాటు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటీడీఏకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఆయన వెంట ఆత్రం సక్కు ఉన్నారు.




# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ బుధవారం | 22 జనవరి 2025 | ■ 8 పేజీలు


- పకడ్బందీగా అర్హుల ఎంపిక
- లిస్టులో పేర్లు రానివారు ఎవరూ ఆందోళన చెందొద్దు
- రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ
- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
- ఉమ్మడి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు
- ఉమ్మడి జిల్లాలో గ్రామసభలు సక్సెస్
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కలెక్టర్లు
- పాల్గొన్న అధికారులు, ప్రజలు
- పలు చోట్ల ఆందోళన




5లో

# ప్రభుత్వ పథకాల జాతర షురూ..!







■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపును పకడ్బందీగా నిర్వహిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే స్పష్టం చేశారు. మంగళవారం ఆయా గ్రామాల్లో నిర్వహిం చిన గ్రామ సభకు కలెక్టర్లు హాజరై పరిశీలించారు. అర్హుల గుర్తింపు కోసం చేపట్టిన సభలో కూర్చుని మాట్లాడారు. అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయని వెల్లడించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకోని వారు సంబంధిత అధికా రులకు అందజేయాలని సూచించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పిం చిందని తెలిపారు. ఆయా పథకాలు అర్హులైన వారికి అందు తాయని, ఎంపిక పారదర్శకంగా చేపడుతామని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా తొలిరోజు గ్రామసభలు సజావుగా సాగాయి. నిర్మల్ జిల్లాలో మాత్రం మూడు చోట్ల జనం ఆందోళనకు దిగారు. ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఓ గ్రామ సభ రసాభాసగా మారింది. ఇంది రమ్మ సంక్షేమ పథకాల అమలకు సంబంధించి ప్రధానంగా నాలుగు కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలకు సంబంధించి చేపట్టిన గ్రామ సభల కార్యక్రమాల్లో ఎక్కువగా ఆత్మీయ భరోసా వివాదం కనిపించింది. మరో వైపు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పలు గ్రామ సభల్లో వివాదాలు చెలరేగాయి.. మొత్తానికి తొలి రోజు ఉమ్మడి జిల్లాలో గ్రామ సభలు సజావుగా జరిగాయి.

వివరాలు4లో




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేయండి

- జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలి
- సంక్షేమ పథకాల శకటాలు ప్రదర్శించాలి
- దేశభక్తిని చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలు
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్
- కలెక్టరేట్‌లో సంబంధిత శాఖ అధికారులతో సమీక్షా సమావేశం
- క్షేత్ర స్థాయిలో గ్రామ సభలను తనిఖీ చేసిన కలెక్టర్

## పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలి

ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్




సమాజంలోని అట్టడుగుస్థాయిలోని పేదలకు తొలి ప్రాధాన్యతగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. నాలుగు ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలోని రవీంద్రనగర్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అధికారులు వార్డు పరిధిలోని ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారు. జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలిసి దరఖాస్తులను స్వీకరించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

- శాంతి భద్రల పరిరక్షణకు ప్రతీ ఒక్కరు పోలీసులకు తప్పని సరిగా సహకరించాలి
- శాంతి భద్రతల పరిక్షణకే ప్లాగ్ మార్చ్..
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు
- కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్



శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామని ఏఎస్పీ చిత్తరంజన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సంజయ్‌నగర్ కాలనీ నుంచి ప్రధాన రహదారి మీదుగా గణేష్‌నగర్ వరకు.. అక్కడి నుంచి కుమ్రంభీం కూడలీ మీదుగా పోలీస్ స్టేషన్ వరకు ప్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం కోసం ప్లాగ్‌మార్చ్ నిర్వహించామని తెలిపారు. శాంతిభద్రతల రక్షణ, మతఘర్షణలు చెలరేగకుండా పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

మళ్లీ పడిపోతున్న ఉష్ణోగ్రతలు 3




# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి

## ఇంద్రవెల్లి మండలం పిప్రి, ఉట్నూర్ మండలం ఉమ్రి గ్రామ సభల్లో కలెక్టర్ రాజర్షి షా

**ఇంద్రవెల్లి, జనవరి 21 (ప్రభాత సమాచారం)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. మంగళవారం ఇంద్రవెల్లి మండలంలోని సమ్మక్క, పిప్పిరి గ్రామాల్లో నాలుగు సంక్షేమ పథకాల అమలుపై ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేల ఆధారంగా జాబితాలో నమోదైన వారికి సంక్షేమ పథకాలు 100శాతం అందుతాయని, ఇందులో ప్రజలెవరూ ఎలాంటి సందేహాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభల ద్వారా అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను , పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో సాలీనా 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకనుగుణంగా అర్హులను గుర్తించడం జరిగిందనీ తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో ప్రత్యేక అధికారి చదివి వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా గ్రామ సభ వీటికి ఆమోదం తెలిపింది. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురి కావాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చుని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాలలోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జాతచేస్తూ దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందనీ ఆన్నారు. సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, డీఆర్డీఏ పిడి రవీందర్ రాథోడ్,ఎంపీఓ ధర్మ జీవన రెడ్డి,ఏపీఓ జాదవ్ శ్రీనివాస్, ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం,ఎంపీడీఓ భాస్కర్,వ్యవసాయ మండల అధికారి గణేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ సభలో అధికారులను నిలదీసిన లబ్ధిదారులు



**బోథ్ (ఆదిలాబాద్), జనవరి 21 (ప్రభాత సమాచారం)** నియోజకవర్గంలోని బజార్హత్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల జాబితాలో తమ పేర్లు లేవని అశావాహులు అధికారులను నిలదీశారు. దీంతో మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరడంతో ప్రజాపాలనలో దరఖాస్తు చేశామని, డాటా మొత్తం అధికారుల వద్ద ఉన్నప్పటికీ మళ్లీ దరఖాస్తు చేసుకోవడం ఏమిటని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను పిచ్చోళ్లను చేస్తున్నారా అని నిలదీశారు. పోలీసులు వచ్చి ప్రజలకు సర్ది చెప్పడంతో శాంతించారు.

## ఉచిత కుట్టుమిషన్ల కోసం దరఖాస్తు గడువు పొడిగింపు

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)** తెలంగాణ క్రైస్తవ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద అర్హత గల క్రైస్తవ మైనార్టీ మహిళలకు అందించనున్న ఉచిత కుట్టుమిషన్ల కొరకు దరఖాస్తు గడువును ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి తెలిపారు. ఆసక్తి, అర్హత గల మహిళలు ఈ నెల 25వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా ఆన్లైన్లో tgobmms. cgg. gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీస్ ఫ్లాగ్ మార్చ్

### అసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్



**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశానుసారం మంగళవారం అసిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ ఆధ్వర్యంలో జైనూర్ సర్కిల్ మరియు ఇతర పోలీస్ సిబ్బందితో జైనూర్ మార్కెట్ ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్ మాట్లాడుతూ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి నిర్వహిస్తున్నట్లు తెలిపినారు. జిల్లాలో ఎలాంటి శాంతి భద్రతల సమస్య, మతఘర్షణలు జరగకుండా ప్రజల భద్రత కోసమే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం ద్వారా ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మరియు మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు. అదేవిధంగా ప్రజలు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా తమ సమస్యలను శాంతిపుర్వకంగా, ప్రజాస్వామ్య మార్గంలో అధికారులకు నివేధించి పరిష్కరించుకోవాలని దానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ తోడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూరు సీఐ రమేష్ , డి.సి.ఆర్.బీ సీ.ఐ సంపత్ , జైనూరు ఎస్సై సాగర్, లింగాపూర్ ఎస్ఐ గంగన్న, పిఎస్ఐ లుపాషా, అనిల్ ఇతర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది 120 మంది ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

### ఇరు కుటుంబాల పెద్దలకు కౌన్సెలింగ్



**బెజ్జూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** బెజ్జూరు మండలంలోని బారెగూడెం గ్రామానికి చెందిన ఓ అమ్మాయి (16)కి అదే గ్రామానికి చెందిన ఓ అబ్బాయితో బాల్య వివాహం చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా బాలల సంరక్షణ విభాగం వారు ఆపరేషన్ స్మైల్11లో భాగంగా కాగజ్ నగర్ డివిజన్ టీం సహాయంతో బాల్య వివాహాన్ని అడ్డుకున్నారు. ఇరు కుటుంబాల పెద్దలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆపరేషన్ స్మైల్ టీం ఇన్చార్జి ఎస్సై దుర్గం రాజయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమన్నారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహం చేయాలని సూచించారు. అనంతరం అమ్మాయిని బెజ్జుర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ కరుణ, సత్య, జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ డోంగ్రి ప్రవీణ్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్ వైజర్ ఝాన్సీరాణి, పోలీసు సిబ్బంది మౌనిక, విజయ్, శంకర్ పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)** జిల్లాలో ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో కలెక్టర్ సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావుతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వయంతో కృషి చేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఉత్తమ సేవలు అందించిన వారి జాబితా సిద్ధం చేయాలని, జిల్లా గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, వ్యవసాయ- ఉద్యానవన, గ్రామీణ నీటి సరఫరా-మిషన్ భగీరథ, అటవీ, విద్య, బ్యాంకింగ్, పశు వైద్య శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించి సాధించిన ప్రగతి వివరాలతో స్టాళ్ళు ఏర్పాటు చేయాలని, ప్రసంగ ప్రతి, దేశభక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతరత్రా అన్ని కార్యక్రమాల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. పురపాలక సంఘాల అధికారులు వేడుకలలో త్రాగునీరు, పారిశుద్ధ్యం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అధికారులు, అనధికారులు, ప్రముఖులు, మీడియా ప్రతినిధులు, ప్రశంసా పత్రాల గ్రహీతలు, ప్రజలు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారంగా ప్రముఖుల ఆహ్వానం, నిరంతర విద్యుత్ సరఫరా, అత్యవసర ఏర్పాట్లు, అగ్ని మాపక ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేడుకలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేసే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



**సోన్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** సోన్ మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సోమవారం భూమి చేశారు. అదే విధంగా మున్నూరు కాపు, రజక సంఘం భవనాల నిర్మాణ పనులకు నిధులు మంజూరు కావడంతో వాటికి భూమి పూజ చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రస్తుతం 850 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. నియోజకవర్గంలో ప్రతీ మారుమూల గ్రామాలకు రోడ్డు, తాగునీరు కనీస సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాయకులు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి , రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, మండల అధ్యక్షులు మార గంగా రెడ్డి, మాజీ ఎంపీపీ హరీష్ రెడ్డి, నరేష్, రాజేశ్వర్, సంతోష్, సవీన్ పాల్గొన్నారు.

## జాబితాలో వివరాలు రాని వారి నుండి
# దరఖాస్తులు స్వీకరించాలి







రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం) ప్రభుత్వం చేపట్టిన రేషన్కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ప్రక్రియలో భాగంగా గ్రామసభలు, వార్డు సభలలో చదువుతున్న జాబితాలో వివరాలు రాని వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, ఇంధన శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా-శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై కొనసాగుతున్న సభల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ 4 పథకాలకు సంబంధించి రాష్ట్ర వ్యాప్తంగా 4 వేల 938 సభలు జరుగగా, గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించడం జరిగిందని, ఈ నెల 24వ తేదీ వరకు సభలు నిర్వహించడం జరుగుతుందని, ఈక్రమంలో ఆయా సభలలో చదువుతున్న జాబితాలో వివరాలు రాని వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలని, ప్రశాంతంగా సభలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాల ఫలాలు అందే వరకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలపై నిర్వహిస్తున్న సభలలో జాబితా వివరాలను చదివి వినిపించాలని, ఈ క్రమంలో వచ్చిన అభ్యంతరాలను రిజిస్టర్లో నమోదు చేయాలని తెలిపారు. రేషన్కార్డుల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, జాబితాలో వివరాలు రానివారు ఆందోళన పడవలసిన అవసరం లేదని, గ్రామసభలు / వార్డు సభలు, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజా పాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవచ్చని, గ్రామ/వార్డు సభలో అర్హులుగా ఉండి జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను సభలలో చదివి వినిపించాలని, అర్హుల జాబితాలో పేర్లు రానట్లయితే దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహించిన గ్రామ సభలు / వార్డు సభలలో అర్హుల జాబితా చదివి వినిపించి జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. గ్రామ ఎ వార్డు సభల నిర్వహణకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నా మని, జాబితాపై వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సబావత్ మోతి లాల్, గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ పాల్గొన్నారు.

# ఆదిలాబాద్‌లో ఆశాల పాదయాత్ర, ధర్నా

ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం) ఫిబ్రవరి నెలలో జరిగే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ఆశా కార్యకర్తల కోసం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆశా కార్యకర్తలు కిలోమీటర్ల పాదయాత్రతో పాటు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. డీఎంహెచ్ఓ కార్యాలయం నుంచి ప్రారంభమైన పాదయాత్ర కలెక్టరేట్కు చేరుకుంది. ధర్నా నిర్వహించి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల చిన్నన్న మాట్లాడుతూ.. ఎన్నికలకంటే ముందు ఇన్చార్జీ మంత్రి సీతక్క అనేక హామీలు ఇచ్చి మంత్రి అయిన తరువాత విస్మరించారని ఆరోపించారు. కేరళ రాష్ట్ర తరహాలో ఆశాలకు రూ.18 వేల ఫిక్స్ వేతనాలు చెల్లించాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగ భద్రతతో పాటు రెగ్యులర్ చేయాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్స్ ఇవ్వాలని, పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటిపై ఫిబ్రవరిలో జరిగే బడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నవీన్ కుమార్, ఆశా కార్యకర్తలు నైతం శోభ, సుజాత, లక్ష్మీ, మాధవి, స్వప్న, సురేఖ, మమత తదితరులు పాల్గొన్నారు.







## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చింతలమానేపల్లి, జనవరి 21 (ప్రభాత సమాచారం) చింతలమానేపల్లి మండల కేంద్రానికి చెందిన ఏకారి మాధవి అనే మహిళ ఓ ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకోగా సీఎంఆర్ఎఫ్ ఫండ్ నుండి రూ. 33,000 చెక్కు మంజూరు అయ్యింది. ఈ చెక్కును లబ్ధి దారులు ఇంటి వద్దనే వారికి అందించాలని ఎమ్మెల్యే హరీష్ బాబు ఆదేశాల మేరకు మాధవి భర్త బానయ్య కు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం, బీజేపీ మండల అధ్యక్షులు డోకె రామన్న చేతుల మీదుగా వారికి అందజేశారు. మాజీ మండల అధ్యక్షులు తిరుపతిగౌడ్, కారు, ఈశ్వర్, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

కాగజ్‌నగర్, జనవరి 21 (ప్రభాత సమాచారం) ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజాలైఫ్ కేర్ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి వచ్చిన 62మందిని పరీక్షించగా అందులో 44 మందికి ఆపరేషన్ అవసరమని వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని, కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఫౌండేషన్ అధ్యక్షులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.



## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం) రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు సేఫ్టీ కమిటీ సమావేశం నిర్వహించి రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టవలసిన చర్యలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లపై ప్రమాదకర మలుపులు, బ్రేక్ డౌన్ ప్రాంతాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ సరైన స్థితిలో పని చేస్తున్నాయో లేదో పరిశీలించాలన్నారు. ప్రధాన రహదారుల వద్ద స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అధిక వేగంతో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రధాన ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పని చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను సూచించడానికి బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలు, కాలేజీల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు



దహెగాం, జనవరి 21 (ప్రభాత సమాచారం) మండలంలో గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా మంజూరైన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే హరీష్ బాబు శంకుస్థాపన, భూమి పూజ చేశారు. మండలంలోని పార్వతిపేటలో రూ.12 లక్షల అంచనాతో అంగన్వాడి కేంద్రం, దహెగాం మండల కేంద్రంలోని రూ.15 లక్షల అంచనా తో ప్రధాన రహదారి సిసి రోడ్డుకు, పిపి రావు కాలనీలో రూ.20 లక్షల అంచనాతో గ్రామ పంచాయతీ భవనం, కల్వాడ గ్రామంలో రూ.20 లక్షల అంచనాతో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గ్రామీణ అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని, అందులో భాగంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు రాపర్తి ధనుంజయ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రభాకర్ గౌడ్, దుంద్ర శ్రీనివాస్, సురేష్, మల్లేష్, సంజీవ్, శ్రీనివాస్ గౌడ్, రవితేజ గౌడ్, సురువు శంకర్ గౌడ్, వినోద్, శ్రీను, గణపతి గౌడ్, మల్లేష్, శ్రీధర్, లక్ష్మణ్, గోపాల్, బొజ్జు, కేదార్, భీమేష్,చందు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ పడిపోతున్న ఉష్ణోగ్రతలు

ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం) ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా చల్లని గాలులు వీస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్కే పరిమితం అయ్యాయి. చలి విపరీతంగా ఉండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు వణికిపోతున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో పొగమంచు కూడా దట్టంగా కురుస్తోంది. దీంతో వాహనదారులు, రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. వారం రోజుల తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్కే పరిమితమయ్యాయి.పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో పలు చోట్ల 6.5 డిగ్రీల నుంచి 9 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రాబోయే మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో ఈ ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మూడు రోజుల్లో పొద్దున్నే పొగమంచు దట్టంగా కురిసే అవకాశం ఉందని, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.





# గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** నేటి నుండి ప్రారంభమైన గ్రామ, వార్డు సభల నిర్వహణపై హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి మంగళవారం రాత్రి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణా రావు, తుమ్మల నాగేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు నూతన పథకాల లబ్ధిదారుల జాబితా రూపకల్పనకు నేటి నుంచి ఈ నెల 24 తేదీ వరకు గ్రామ సభలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ రోజు నిర్వహించిన గ్రామ సభల్లో ప్రభుత్వం ఈ నెల 26 వ తేదీ నుంచి అమలు చేయబోవు ఇందిరమ్మ ఇండ్లు, నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కొరకు గుర్తించిన లబ్ధిదారుల వివరాలను జిల్లాల వారిగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రజలకు గ్రామసభల్లో వివరించాలన్నారు. పథకాలకు అర్హులైనప్పటికీ సమగ్ర జాబితాలో పేర్లు రానివారి నుంచి దరఖాస్తులను తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, గ్రామసభలను పకడ్బందీగా నిర్వహించాలని, పథకాల అమలుపై ప్రజలకు ఉన్న అపోహలను తొలగించాలన్నారు. ప్రజలు లేవనెత్తే అంశాలకు అధికారులు ఓపికగా వివరించాలని తెలిపారు. గ్రామసభల్లో ప్రజలకు సర్వే వివరాలను తెలుపాలన్నారు. పథకాల అమలు, సమగ్ర లబ్ధిదారుల జాబితాలో రూపకల్పనలో ప్రజల సూచనలు, సలహాలు తప్పనిసరిగా పరిగణలోకి తీసుకోవాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో మొదటి రోజు గ్రామ సభలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని తెలిపారు. తొలి రోజు గ్రామ సభల్లో భాగంగా నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు, రైతు భరోసా పథకాలకు ప్రాథమికంగా అర్హులను గుర్తించామన్నారు.అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నాకళ్యాణి, జడ్పి సిఈఓ గోవింద్, డిఆర్‌డిఓ విజయలక్ష్మి, డిఏఓ అంజిప్రసాద్, డిపిఓ, డిఎస్ఓ పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ టోర్నీకి దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)** ప్రభుత్వం ఏటా నిర్వహించే అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజీవీరు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 23, 24వ తేదీల్లో హైదరాబాద్లో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంటులో పాల్గొని ఎంపిక కావాల్సి ఉంటుందని తెలిపారు. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్, : పవర్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, టేబుల్ టెన్నీస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్, గ్రీకో రోమన్, ఖోఖో, యోగా విభాగాల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల సి విల సర్వీసెస్ ఉద్యోగులు ఈ నెల 21న మధ్యాహ్నం 2గంటల్లోపు తమ కార్యాలయంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు 9963539234 నంబరులో సంప్రదించాలని కోరారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి మాజీ మంత్రి జోగు రామన్న

**ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారని మాజీ మంత్రి జోగు రామన్న ఆరోపించారు. మంగళ వారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన ప్రభుత్వం తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల కట్ ఆఫ్ ప్రభుత్వంగా మారిందని ఆరోపించారు. అదిలాబాద్ జిల్లాలోని ఆదిలాబాద్ నియోజకవర్గంలో కేవలం ఉచిత బస్సు సౌకర్యం 25% మందికి మాత్రమే అందుతుందని తెలిపారు. పథకాలు అమలు చేయడంలో కట్ ఆఫ్‌ల ప్రభుత్వంగా కాంగ్రెస్ పేరు గాంచిందని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలకు ఇన్ని అబద్దాలు చెప్పి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.

# గుడుంబా స్వాధీనం..



**కాసిపేట, జనవరి 21 (ప్రభాత సమాచారం)** మామిడిగూడెం గ్రామంలో మంగళవారం నగావత్ నాగమ్మపై కేసు నమోదు చేసి నాలుగు లీటర్ల గుడుంబా పట్టుకున్నట్లు బెల్లంపల్లి ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ తెలిపారు. ముందస్తు సమా చారం మేరకు ఆమె ఇంట్లో దాడులు నిర్వహించగా పట్టుబడినట్లు పేర్కొన్నారు. మంచిర్యాల డీటీఎఫ్ సీఐ ఎస్. సమ్మయ్య, ఎక్సైజ్ ఎస్సైలు వెంకటేష్, మనీషా రాథోడ్, సిబ్బంది సురేష్, అజయ్, గణేష్, విజయ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల దాడులు

**మందమర్రి, జనవరి 21 (ప్రభాత సమాచారం)** మందమర్రి మండలం పులిమడుగు గ్రామంలో మంగళవారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన కున్సోత్ కిషన్ ఇంట్లో 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చేసినట్లు సీఐ జే. ఇంద్రప్రసాద్ తెలిపారు. నాటు సారా తయారు చేస్తున్న గుగ్లోత్ రాజ్ పై కేసు నమోదు చేసి రెండు లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.



# రేషన్ కార్డుల కోసం నిలదీత

**బెల్లంపల్లి, జనవరి 21 (ప్రభాత సమాచారం)** బెల్లంపల్లి మున్సిపాలిలోని ఒకటో వార్డులో మంగళవారం నిర్వహించిన వార్డు సభ నిరసనలు, నిలదీతలతో మొదలైంది. ఆర్డీవో హరికృష్ణ, మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు వార్డు సభలకు హాజరయ్యారు. రేషన్ కార్డుల కోసం ఇదివరకు చేసుకున్న దరఖాస్తులు ఫలించ లేదని ఆరోపించారు. రేషన్ కార్డులో మంజూరులో స్థానిక కౌన్సిలర్, అధికారులు మొండి చెయ్యి చూపించారని నిలదీశారు. అర్హులకు రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంపై వార్డు సభలో ప్రజలు మండిపడ్డారు. కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి తప్పకుండా రేషన్ కార్డు మంజూరు అవుతాయని మునిసి పల్‌చైర్ పర్సన్ శ్వేత జక్కుల శ్వేత, మంచిర్యాల ఆర్డీవో హరికృష్ణ. కమిషనర్ శ్రీనివాసరావు అభయం ఇచ్చారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు తప్పక అందుతాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి సర్ది చెప్పారు. వార్డు కౌన్సిలర్ తమకు అనుకూలమైన వారికే రేషన్ కార్డులు ఇప్పిస్తున్నారని పలువురు ఆరోపించారు. అర్హులకు తప్పకుండా రేషన్ కార్డులు ఇస్తామని ఆర్డీవో హరికృష్ణ మరోసారి చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.

## చట్టాల పరిరక్షణకు
# అందరూ సహకరించాలి

**ఉట్నూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** చట్టాల పరిరక్షణకు అందరూ సహకరించాలని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సూచించారు. హస్నపూర్ గ్రామస్తులు మంగళవారం స్థానిక ఏఎస్పీ ఆఫీస్‌లో ఏఎస్పీ కాజల్‌ను మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సన్మానించారు. శాంతి భద్రతల స్థాపనకు అందరూ సహకరించాలని ఏఎస్పీ సూచించా రు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత గ్రామస్తులపై ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో హస్నాపూర్ గ్రామ పెద్దలు, రిటైర్డ్ టీచర్ జాదవ్ శంకర్ రావు, జాదవ్ అజయ్ కుమార్, జాదవ్ రమేష్, గణేష్ పాటిల్, రాథోడ్ వసంత్ ఉన్నారు.

**ఎస్సైగా బాధ్యతల స్వీకరణ..**

పెంబి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా యం. హన్మాండ్లు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నేరాలను అదుపులో ఉంచడా నికి తన వంతు కృషి చేస్తాన న్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చెడు వ్యాసనాలను దూరంగా ఉండాలని ఎస్ఐ సూచించారు.

# గణతంత్ర దినోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయండి






**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)** గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శాఖల వారిగా చేపట్టవలసిన పనులను అధికారులకు వివరించారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో పరేడ్ నిర్వహణకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులచే వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలోని స్వాతంత్ర సమరయోధులను, ప్రముఖులను గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానించాలన్నారు. పలు శాఖల ఆధ్వర్యంలో శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్కింగ్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమం జరుగుతున్నంతసేపు విద్యుత్ సరఫరాలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సభా వేదిక సమీపంలో అంబులెన్స్, అత్యవసర మందులు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు, అధికారులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పి ఉపేంద్రా రెడ్డి, నిర్మల్, బైంసా ఆర్డీవోలు రత్నకళ్యాణి, కోమల్ రెడ్డిలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఊరూరా గ్రామ సభలు

- పకడ్బందీగా అర్హుల ఎంపిక
- లిస్టులో పేర్లు రానివారు ఆందోళన చెందొద్దు
- రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ
- అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
- ఉమ్మడి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామ సభలు
- ఉమ్మడి జిల్లాలో గ్రామసభలు సక్సెస్
- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కలెక్టర్లు
- పాల్గొన్న అధికారులు
- పలు చోట్ల ఆందోళన














(ప్రభాత సమాచారం, ఆదిలాబాద్ ప్రతినిధి)

రేషన్ కార్డుల జారీ కోసం అర్హుల గుర్తింపును పకడ్బందీగా నిర్వహిస్తామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్లు రాజర్షి షా, అభిలాష అభినవ్, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే స్పష్టం చేశారు. మంగళవారం ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభకు కలెక్టర్లు హాజరై పరిశీలించారు. అర్హుల గుర్తింపు కోసం చేపట్టిన సభలో కూర్చుని మాట్లాడారు. అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందుతాయని వెల్లడించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు నిరంతర ప్రక్రియ అని స్పష్టం చేశారు. వివిధ కారణాలతో దరఖాస్తు చేసుకోని వారు సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యుల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఆయా పథకాలు అర్హులైన వారికి అందుతాయని, ఎంపిక పారదర్శకంగా చేపడుతామని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా తొలిరోజు గ్రామసభలు సజావుగా సాగాయి. నిర్మల్ జిల్లాలో మాత్రం మూడు చోట్ల జనం ఆందోళనకు దిగారు. ఆసిఫాబాద్ జిల్లాలోనూ ఓ గ్రామ సభ రసాభాసగా మారింది. ఇందిరమ్మ సంక్షేమ పథకాల అమలకు సంబంధించి ప్రధానంగా నాలుగు కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహిస్తున్నారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా సంక్షేమ పథకాలకు సంబంధించి చేపట్టిన గ్రామ సభల కార్యక్రమాల్లో ఎక్కువగా ఆత్మీయ భరోసా వివాదం కనిపించింది.

**రేషన్ కార్డులు... ఇందిరమ్మ ఇళ్లపై...**

మరోవైపు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి పలు గ్రామసభల్లో వివాదాలు చెలరేగాయి. ఖాళీ స్థలాలు ఉన్న నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇంటి ఆర్థిక సహాయం అందజేస్తు న్నట్లు అధికారులు గ్రామసభల్లో ప్రకటించగా... అసలు ఖాళీ స్థలమే లేని వాళ్ళ పరిస్థితి ఏమిటంటూ అధికారులను సామాన్య ప్రజలు ప్రశ్నించారు. మరోవైపు రేషన్ కార్డులకు సంబంధించి అర్హులైన వారిని పక్కన పెట్టి అనర్హుల పేర్లు జాబితాలో ఉన్నాయంటూ పలు గ్రామ సభల్లో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో జరిగిన గ్రామ సభలో రేషన్ కార్డుల విషయంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురయింది. నిలదీయడంతో పోలీసులు కలగజేసుకోవాల్సి వచ్చింది.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కలెక్టర్లు...**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు ప్రతిష్టాత్మకంగా ప్రారంభం అయ్యాయి. ఆయా జిల్లాల కలెక్టర్లు స్వయంగా గ్రామ సభలకు హాజరయ్యారు. నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష పట్టణంలోని నాయుడు వాడ గ్రామసభకు హాజయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ సంక్షేమ పథకాలను అర్హులైన అన్ని కుటుం బాలకు అందేలా చూడాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశిం చారు. ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజార్షి షా ఇంద్రవెల్లి మండలం సమ్మక్క, ఉట్నూర్ మండలం ఉమ్రి గ్రామసభల్లో పాల్గొన్నారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండు వార్డుల్లో జరిగిన గ్రామసభల్లో పాల్గొని ప్రభుత్వ నూతన సంక్షేమ పథకాల ఉద్దేశ్యాఇన్న వారికి వివరించారు.

# సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

**కలెక్టర్ అభిలాష అభినవ్**





నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని నాయిడివాడ, నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచంపాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన వార్డు, గ్రామ సభలలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు, అధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటా్లడుతూ ఈ నెల 26 నుండి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్తులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. అదే విధంగా సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి సాగు భూమి లేకుండా కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పని చేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామ సభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరించారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పీఆర్టీయూ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ సంఘం తరపున పోటీ చేస్తున్న వంగ మహేందర్రెడ్డిని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ కోసం కృషి చేస్తామన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులకు నూతన హెల్త్ స్కీమ్, పెండింగ్లో ఉన్న డీఏతో పాటు 2003 డీఎస్సీ ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింప చేసేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్లో జరిగిన ఉపాధ్యాయుల సమ్మేళనంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఏనుగు అశోక్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి రమణారావు, భూమారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా మల్టీ లెవెల్ - మార్కెటింగ్ ద్వారా ఎక్కువ మొత్తంలో లాభాలు పొందవచ్చని ప్రచారం జరిగినట్లయితే వాటిని నమ్మవద్దని, సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు ఎస్పీ ఆపరేషన్స్ బీ సురేంద్రరావు తెలిపారు. మల్టీ లెవెల్ మార్కెటింగ్ ద్వారా క్రిప్టో కరెన్సీ, ఆగ్రో గార్మెంట్స్, హెర్బల్ హెల్త్, గృహ పరికరాలు వంటి వాటి పైన పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ మొత్తంలో లాభాలు పొందవచ్చునే ప్రచారం ద్వారా సైబర్ నేరగాళ్లు ప్రజలని ఆకర్షిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఎవ్వరూ కూడా నమ్మవద్దన్నారు. పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టాలని వాళ్ళ ను మభ్యపెడ్తూ కొత్త కొత్త స్కీమ్‌లతో బహిరంగ మార్కెట్లోకి వస్తున్నారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలి

జైపూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు వరుసగా అవార్డులు సాధించడంలో అధికారుల పాత్ర కీలకమని, ఇందుకు కృషి చేసిన అధికారులు, ఉద్యోగులు రెట్టింపు ఉత్సాహంతో పనిచేయాలని డైరెక్టర్ (ఈఅండ్అం) డి.సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం ఎస్టీపీపీని సందర్శించి అడ్మిన్ భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీపీపీ నీటి వినియోగంతో పాటు రక్షణలో వరుసగా నాలుగు అవార్డులు అందుకోవడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలన్నారు. సమావేశంలో ఎస్టీపీపీ ఈడీ రాజశేఖర్రావు, వో అండం చీఫ్ జెన్సింగ్, జీఎంలు శ్రీనివాసులు, ఎస్ఎన్. ప్రసాద్, ఏజీఎం మదన్మోహన్, అధికారులు శ్రీనివాస్, అజ్మీర తుకారాం, పాల్గొన్నారు.





పారదర్శకంగా సంక్షేమ పథకాల

# లబ్ధిదారుల జాబితా

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పని చేసి పారదర్శకమైన లబ్ధిదారుల జాబితా రూపొందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల శ్రీరాంపూర్ కాలనీ 5వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేద లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పథకం క్రింద ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. సొంత స్థలం కలిగి ఉండి ఇల్లు లేని అర్హత గల నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింపచేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాల పరిశీలన అనంతరం అర్హుల జాబితాలో ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రాధాన్యత క్రమంలో అత్యంత నిరుపేద అర్హులకు పథకం ఫలాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జాబితాలో వివరాలు రాని వారు దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డుల జారీలో నిబంధనలు పాటిస్తూ అర్హులైన అభ్యర్థుల వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో మీ-సేవ కేంద్రాలలో చేసుకున్న దరఖాస్తులు, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల గణన కార్యక్రమంలో సేకరించిన సమాచారం, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారి వివరాలు జాబితాలో రానప్పటికీ మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, ప్రజాపాలన సేవా కేంద్రాలలో, వార్డుసభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి ఆహార భద్రత రేషన్ కార్డు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రేషన్ కార్డు దరఖాస్తు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకంలో వ్యవసాయ యోగ్యం కాని రాళ్లు, గుట్టలు, కాలనీలు, ఇండ్ల వెంచర్లు, లే-అవుట్లు, రైల్వే, నాలా భూములు, వివిధ అభివృద్ధి పథకాల కొరకు ప్రభుత్వం సేకరించిన భూములు జాబితా నుండి తొలగించాలని తెలిపారు. వ్యవసాయ యోగ్యం గల భూమికి రైతు భరోసా ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద నిరుపేద కూలీలు, వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కుటుంబాలను గుర్తించి, అర్హత మేరకు అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 24వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో గ్రామసభలు, మున్సిపాలిటీలలో వార్డు సభలు నిర్వహించి అర్హులైన వారి జాబితాను చదివి వినిపించిన అనంతరం జాబితాలో లేని వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, గ్రామ సభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతాల ప్రజలకు సమాచారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన గ్రామ సభల్లో రసాభాస

**కామన్‌పల్లి గ్రామపంచాయతీలో ఒకరికి కూడా ఇందిరమ్మ ఇల్లు లేవు**

**చింతగూడ తపాలపూర్ గ్రామాల్లో సభల్లో అధికారులను నిలదీసిన ప్రజలు**

**జన్నారం, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన గ్రామసభల్లో వచ్చిన అధికారులను ప్రజలు నిలదీశారు. మండలంలోని కామన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నాయక గూడాలో 20 గిరిజన ఇండ్లు ఉండగా వారికి ఒకటి కూడా ఇందిరమ్మ ఇల్లు రాలేదని, ఒకరికి కూడా రేషన్ కార్డులో పేరు లేదని అలాగే ప్రభుత్వం నుంచి వచ్చే ఏ పథకంలో కూడా వారి పేరు జాబితాలో లేకపోవడంతో ఆగ్రహానికి గురయ్యారు. కేవలం గ్రామాల్లో ఉన్న అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లోనే ఈ లబ్ధిదారుల ఎంపిక సాగుతుందని ఇది సరైన పద్ధతి కాదని ఆ గ్రామస్తులు అధికారులను నిలదీశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఇస్తామని అధికారులు ప్రజలకు సూచించారు. కార్యదర్శికంగా ఈ గ్రామ సభలు కొనసాగుతున్నాయి అన్నారు. మండలంలోని రాంపూర్ తిమ్మాపూర్ తపాలాపూర్ దేవుని గుడా కొత్తపేట కామన్ పెల్లి కవ్వాల్, కలమడుగు మురిమడుగు, హాస్టల్ తండా మొర్రిగూడ వెంకటాపూర్, లో తొర్రే, మల్యాల సింగరాయపెట్ ఇంధనా పల్లి మహ్మదాబాద్ రోటి గూడ టీజీ పల్లె




తదితర గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు ముగిశాయి. ఈ గ్రామ సభలో రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు, పంట పండే లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు, ఆ జాబితాలో లేని వాళ్లు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆయా గ్రామాలకు వెళ్లిన స్పెషల్ అధికారులు ప్రజలకు సూచించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల్లో వెళ్లిన అధికారులు తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఎంపీడీవో శశికళ పిఓపిఆర్డి జలంధర్, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ రావు, వ్యవసాయ శాఖ అధికారి సంగీత ఆర్ఐ గంగరాజు, ఆయా గ్రామాల కార్యదర్శులు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సీఎండీ దృష్టికి ఎస్టీపీపీ కార్మికుల సమస్యలు



**జైపూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటులో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యలను సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్ల దృష్టికి తీసుకెళ్తానని హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యకుడు రియాజ్ అహ్మద్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్టీపీపీ కాంట్రాక్టు కార్మికులకు ఇతర అలవెన్సులను కలిపి వేతనంతో రూ.5 వేలు అదనంగా చెల్లించడంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18న ఒక్కరోజు టోకెన్ చేపట్టిన సమ్మెలో ఎస్టీపీపీలో గల 13 డిపార్టు మెంట్ల నుంచి 1040 మంది కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొన్నారన్నారు. సమావేశంలో హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సారయ్య, ఎస్టీపీపీ జనరల్ సెక్రెటరీ విక్రమ్, ఉపాధ్యక్షులు చిప్పకుర్తి సంపత్, సాయికృష్ణారెడ్డి, సత్యనారాయణ చారి, నవీన్, శ్రీధర్, అక్బర్, ధీరజ్ పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు వేతనం ఇవ్వాలి




**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుజాత కోరారు. సీఐటీయూ అనుబంధ తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డీవో కార్యాలయం . నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు మంగళవారం ర్యాలీ న్విహించారు. కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు అనేక ఒత్తిడులను తట్టుకుని నిత్యం సేవలు అందిస్తున్నారని తెలిపారు. తమ పనితీరుతో రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు, రివార్డులు వచ్చాయన్నారు. కనీస వేతనం రూ.18 వేలు ఇచ్చే వరకూ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ఆశ వర్కర్లకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఏడాదికాలంగా మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఉన్నతాధికారులకు అనేక విజ్ఞప్తులు చేశామన్నారు. నిరంతరం ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశ వర్కర్లకు ఏఎన్ఎంలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. ఏటా 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు, 6 నెలలు మెడికల్ సెలవులు ఇవ్వాలన్నారు. నిరసనలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు చంద్రకళ, సుగుణ, ఇంద్రమాల, రమాలక్ష్మి, కమల, కార్యదర్శులు శ్యామల, నాయకులు సులోచన, గంగాలక్ష్మి, మంగ, శారద తదితరులు పాల్గొన్నారు.

# మల్టీలెవెల్ మార్కెటింగ్ మోసాలను గుర్తించండి

**అత్యాశకు పోతే మోసపోవడమే**

**గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లవద్దు**

**జిల్లా ఎస్పీ శ్రీ డి వి శ్రీనివాస రావు**



**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయని, వివిధ వస్తువులు, గృహోపకరణాలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులు, క్రిప్టో కరెన్సీ మొదలగు వాటి పేర్లు చెప్పి ప్రజలను ఆర్థిక మోసాలకు గురిచేసే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయనీ, ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దనీ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు. ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని సైబర్ నేరగాళ్లు ఆశ చూపుతారని, అలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది ఎస్పీ తెలిపారు. సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారనీ, సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో, సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ పై దృష్టి సారించి గొలుసుకట్టు వ్యాపారాల పేరుతో వాట్సప్, టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి, మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తున్నారని, మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారనీ, భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారనీ ఎస్పి తెలిపారు. అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని, ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలనీ, లేదంటే అమాయక ప్రజల డబ్బులు కొల్లగొడతారనీ, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయమని, గొలుసుకట్టు మార్కెటింగ్‌లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయని, ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోతారని, ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దనీ, ఆయా సంస్థల నిర్వాహకులు, కంపెనీలు పెట్టే సభలు, సమావేశాలకు ఎవరూ వెళ్ళవద్దనీ, సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటనల పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దనీ, మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930, గాని పోలీసు స్టేషన్ లో గాని పిర్యాదు చేయాలని ఎస్పి డివి శ్రీనివాసరావు కోరారు.

# అడవిపంది దాడిలో గాయాలు

**ఆదిలాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**



బేలమండలం సదల్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని హస్నాపూర్‌లో పొలం పనులు చేస్తున్న యువరైతు ఆడే కిషన్నై అడవి పంది దాడి చేసి గాయపర్చింది. పొలం పనుల్లో నిమగ్నమై ఉండగా వెనుక నుంచి వచ్చి దాడికి పాల్పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపా2ధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి బాధితుడిని పరామర్శించారు.

# గోపీచంద్ సినిమా కోసం నలుగురు డైరెక్టర్లు





టాలీవుడ్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో వస్తున్న చిత్రం జాట్. బాలీవుడ్ స్టార్ యాక్టర్ సన్నీడియోల్ హీరోగా నటిస్తున్నాడు. ఎస్‌డీజీఎం ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. రెజీనా కసాండ్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ సినిమాలో హైఆక్టేన్ యాక్షన్ స్టంట్స్ థ్రిల్ అందించబోతున్నాయట. అంతేకాదు తాజా టాక్ ప్రకారం ఈ సినిమా కోసం ఏకంగా నలుగురు యాక్షన్ డైరెక్టర్లు పనిచేస్తున్నారు. అనల్ అరసు, రామ్‌-లక్ష్మణ్, నాగవెంకట్, పీటర్ హెయిన్స్ టీం జాట్ కోసం ఇంటెన్స్ ఫైట్ సీక్వెన్స్, యాక్షన్ సీన్లను రెడీ చేస్తుందని ఇన్‌సైడ్ టాక్. గోపీచంద్ మలినేని నుంచి ఎలాంటి యాక్షన్ మూవీ వస్తుందో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఇటీవలే విడుదలైన ట్రైలర్ సినిమా ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌దీప్ హుడా విలన్‌గా నటిస్తున్నాడు. ఈ మూవీకి టాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి రిషి పంజాబి సినిమాటోగ్రాఫర్. అవినాష్ కొల్ల ప్రొడక్షన్ డిజైనర్.గోపీచంద్ మలినేని బీటౌన్ జాట్ సినిమాతో డెబ్యూ ఇస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# హాలీవుడ్ భామలకు గట్టి పోటీ ఇస్తున్న నేషనల్ క్రష్



బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ త్రిప్తి దిమ్రీ 'యానిమల్' సినిమాతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిపోయింది. అంతే కాకుండా తన అందంతో యూత్‌ని సైతం ఆకట్టుకున్న ఈ అమ్మడు నేషనల్ క్రష్‌గా మారిపోయింది. దీంతో ప్రజెంట్ సినిమాలు చేస్తూ బిజీగా ఉంటుంది. ఇటీవల 'బ్యాడ్ న్యూజ్' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌లో సినిమాలు చేస్తున్న త్రిప్తి ఇప్పుడు తన ఫోకస్ హాలీవుడ్‌పై పెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్ వెబ్ సిరీస్ నటుడు టైరీస్ గిబ్సన్‌తో జోడీ కట్టినట్లు సమాచారం. ప్రజెంట్ ఈ సిరీస్ చిత్రీకరణ దశలో ఉండగా.. సెట్స్ నుంచి కొన్ని ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఈ సిరీస్‌లో త్రిప్తి దిమ్రీతో పాటు హ్యారీ గుడ్విన్స్ కూడా ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే.. దీనిపై ఎలాంటి అఫీషియల్ అప్‌డేట్ రాలేదు. అయినప్పటికీ.. టాలీ వుడ్ కుర్రాళ్లను మంత్ర ముగ్ధులను చేసుకున్న ఈ బాలీవుడ్ బ్యూటీ ఇప్పుడు హాలీవుడ్‌లో ఎలాంటి మాయ చేస్తోందో చూడాలి అంటూ చర్చించుకుంటున్నారు నెటిజన్లు.

## హైదరాబాద్ సీపీకి మళ్లీ ఫిర్యాదు..


బీజేపీ నేత, సినీ నటి మాధవీలత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి మధ్య నెలకొన్న వివాదం మరింత ముదురుతోంది. తనను ప్రాస్టిట్యూట్ అంటూ పరుష పదజాలంతో దూషించిన జేసీ ప్రభాకర్ రెడ్డిపై ఇప్పటికే మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా), తెలుగు ఫిలిం ఛాంబర్‌కు మాధవీలత ఇప్పటికే ఫిర్యాదు చేశారు. తాజాగా జేసీ ప్రభాకర్ రెడ్డిపై సైబరాబాద్ సీపీకి కూడా ఫిర్యాదు చేశారు. జేసీపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. జేసీ మాటలతో తాను, తన కుటుంబం ఎంతగానో ఇబ్బంది పడిరదని ఈ సందర్భంగా మాధవీలత అన్నారు. క్షమాపణ చెప్పాసంటే సరిపోతుందా అని ప్రశ్నించారు. నాయకులు ఇలాంటి భాష మాట్లాడితే ఎలా అని నిలదీశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలోని జేసీ పార్క్‌లో మహిళల కోసం ప్రత్యేకంగా న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అయితే ఆ వేడుకలకు వెళ్లవద్దని.. అక్కడ మహిళలకు రక్షణ ఉండదని మాధవీలత ఒక వీడియో రిలీజ్ చేశారు. దీనిపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మాధవీలత ఒక సినిమా యాక్టర్ అని.. యాక్టర్స్ అంతా ప్రాస్టిట్యూట్స్‌నే అని పరుష పదజాలంతో విమర్శించారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారం రేపాయి. దీనిపై బీజేపీ నాయకులు మండిపడ్డారు. దీంతో వెనక్కి తగ్గిన జేసీ ప్రభాకర్ రెడ్డి క్షమాపణలు చెప్పారు. తన వయసు 72 సంవత్సరాలు అని.. ఆవేశంలో అలా మాట్లాడానే తప్ప ఎవరినీ కించపరచాలనే ఉద్దేశంతో మాట్లాడలేదని వివరించారు.

## బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించాం



ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు నివాసాలు, ఆఫీసుల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారని తెలిసిందే. హైదరాబాద్‌లోని 8 చోట్ల ఏకకాలంలో 55 బృందాలు దాడులు చేపట్టాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, కొండాపూర్, గచ్చిబౌలి సహా పలు ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా దిల్ రాజు భార్య తేజస్వినిని అధికారులు బ్యాంక్‌కు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో తేజస్విని మీడియాతో మాట్లాడుతూ.. ఇవాళ ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయన్నారు. బ్యాంకు వివరాలు కావాలని అధికారులు అడిగారు. బ్యాంకు లాకర్స్ ఓపెన్ చేసి చూపించామని చెప్పారు. దిల్ రాజు నివాసాలతోపాటు ఆయన సోదరుడు శిరీశ్, కుమార్తె హన్సితరెడ్డి ఇండ్లలోనూ ఐటీ అధికారులు సోదాలు కొనసాగిస్తున్నారు. దిల్ రాజు వ్యాపార భాగస్వాముల నివాసాలతోపాటు పుష్ప 2 సినిమా నిర్మాత నవీన్ ఎర్నేని, మైత్రి మూవీస్ కార్యాలయాల్లో కూడా ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి

## ఏసుబాయిగా రష్మిక



పుష్ప ఫ్రాంచైజీ ప్రాజెక్ట్‌తో నేషనల్ క్రష్‌గా మారిపోయింది కన్నడ సోయగం రష్మిక మందన్నా. గ్లామరస్ పాత్రలతో నటనకు ఆస్కారమున్న రోల్స్‌లో నటిస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటుంది రష్మిక. ఈ భామ ఖాతాలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్‌లో ఉన్నాయి. ఈ భామ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి. మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా వస్తోన్న ఈ మూవీకి లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో విక్కీ కౌశల్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. ఇందులో రష్మిక ఛత్రపతి శివాజి సతీమణి మహారాణి ఏసుబాయిగా నటిస్తోంది. ఈ మూవీని ఫిబ్రవరి 14న విడుదల చేయబోతున్నారు. ప్రతి గొప్ప రాజు వెనుక అసమానమైన బలం కలిగిన రాణి ఉంటుంది. స్వరాజ్యం గర్వపడే మహారాణి యేసుబాయి.. అని ట్వీట్ చేస్తూ తన పాత్ర లుక్‌ను షేర్ చేసింది రష్మిక మందన్నా. ఈ మూవీ ట్రైలర్ రేపు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించింది. ఇందులో రష్మిక పాత్ర చాలా పవర్ ఫుల్‌గా ఉండబోతుందని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. కథానుగుణంగా సినిమా పూర్తిగా మరాఠి భాషలో సాగనుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ నేపథ్యంలో రష్మిక మరాఠి భాష నేర్చుకుందని ఇప్పటికే వార్తలు కూడా వచ్చాయి. మ్యాడ్‌డాక్ ఫిలిమ్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.



## ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయానికి నాగచైతన్య



టాలీవుడ్ యాక్టర్ నాగచైతన్య ఖైరతాబాద్ ఆర్టీవో కార్యాలయంలో సందడి చేశాడు. తన డ్రైవింగ్ లైసెన్స్ రెన్యూవల్ చేయించుకోవడానికి ఆర్టీవో కార్యాలయానికి వచ్చాడు. నాగచైతన్య రెన్యూవల్ కోసం ఆర్టీఏ జాయింట్ కమిషనర్ రమేశ్‌ను కలిశాడు. ఈ మేరకు రవాణా శాఖ అధికారులు నాగచైతన్యను డ్రైవింగ్ లైసెన్స్ వివరాలు తెలుసుకుని రెన్యూవల్ ప్రక్రియను పూర్తి చేశారు. ఈ సందర్భంగా చైతూను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో ఆర్టీవో కార్యాలయానికి తరలివచ్చారు. నాగచైతన్య ప్రస్తుతం తండేల్ సినిమాలో నటిస్తున్నాడు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో ప్రాజెక్టుగా వస్తోన్న ఈ మూవీకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నాడు. సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ప్రమోషన్స్ షురూ చేసేందుకు రెడీ అవుతున్నారు.



## అవతార్-3

ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ప్రేక్షకాదరణను పొందిన చిత్రాల్లో 'అవతార్' ఒకటి. జేమ్స్ కామెరూన్ తెరకెక్కించిన ఈ చిత్రం ఇప్పటికే రెండు భాగాలుగా వచ్చి సంచలన హిట్ అందుకుని బాక్సాఫీస్ వద్ద కోట్లల్లో వసూళ్లు రాబట్టిన విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమా పార్ట్ 3 గురించి ప్రేక్షకులు ఎంతో ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే పార్ట్ 3కి సంబంధించిన పలు ఇంట్రెస్టింగ్ విషయాలు కూడా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో 'అవాతర్-3'పై మరింత హైప్ క్రియేట్ అవుతోంది. అంచనాలకు మించిన లైవ్-యాక్షన్‌ని చూస్తారు' అంటూ చెప్పుకొచ్చాడు.

# కేస్లాపూర్ అభివృద్ధికి రూ.13 కోట్లు కేటాయించాలి

### అటవీ, రోడ్లు, విద్య, వైద్యం, ఐటీడీఏ అంశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో చర్చించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

దక్కన్ పీఠభూమి ఆదివాసులకు ఆరాధ్య దైవం నాగోబా కొలువై ఉన్న కేస్లాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పర్చేందుకు రూ. 13 కోట్లు ఇవ్వాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని కోరారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కుతో కలిసి సచివాలయంలో సిఎస్ తో సమావేశమై పలు అంశాలను చర్చించి సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఖానాపూర్ నియోజకవర్గంలో అటవీ శాఖ అభివృద్ధికి సహకరించడం లేదని అయన సిఎస్ కు వివరించారు. టైగర్ జోన్ పరిధిలో వాహనాల రాకపోకలను అటవీ శాఖ అడ్డుకొంటుండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. అటవీ అనుమతులు రాకపోవడంతో మారుమూల గ్రామాలకు రోడ్ల నిర్మాణం నిలిచిపోయిందని ఎమ్మెల్యే సిఎస్ దృష్టికి తీసుకొచ్చారు. విద్య వైద్యం సమస్యలు పరిష్కరించడంతో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడి ఎ కు నిధులు విడుదల చేయాలని కోరారు. ఇటీవల ఆదివాసీ ప్రతినిధుల తో సీఎం సమావేశమైనప్పు డు చర్చకు వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### విద్యాశాఖ అధికారులతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ అభిలాష అభినవ్





**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలాని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి పరీక్షలపై సమీక్ష సంబంధిత శాఖల అధికారులతో సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలలో మొత్తం 9127 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నిర్మల్ జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్, ఫిజిక్స్ సబ్జెక్ట్ లలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ఈ నెల చివరి నాటికీ 10వ తరగతి సిలబస్ ను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని, పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెలుకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారిగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రతి విద్యార్థి తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు అధికారులు, ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. అనంతరం పాఠశాలల వారిగా పదవ తరగతి విద్యార్థుల సంఖ్య, ఇప్పటివరకు పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవుతున్న వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, అంబాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లు పద్మ, సలోమి కరుణ, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడోత్సవ్ - 2025 పోస్టర్ల ఆవిష్కరణ

**నిర్మల్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడోత్సవ్ - 2025 పోస్టర్లను స్థానిక ఎస్ఎస్ఆర్, సిద్ధార్థ ఒకేషనల్ జూని యర్ కళాశాలలో మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ చంద్రగిరి శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతో అవసరమన్నారు. క్రమశిక్షణ, పోరాటపటిమ, జట్టు స్ఫూర్తి, సమరసత భావనలను అభివృద్ధి చేసేలా క్రీడలు నిర్వహిస్తున్నామ న్నారు. ఖేలో భారత్ పేరుతో దేశవ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణస్థాయి నుంచి పట్టణస్థాయి వరకు క్రీడలపై ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ, గెలుపోటములను పరిచయం చేయడంతోపాటు వారి జీవిత లక్ష్యాలను సాధించడమే ఈ క్రీడోత్సవ్ లక్ష్యమన్నారు. సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల సందర్భంగా ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపా రు. కళాశాల, పాఠశాలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ఈ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో విభాగ్ హాస్టల్ కన్వీనర్ ఆకాశ్, జిల్లా హాస్టల్ కన్వీనర్ వంశీ, జగదీశ్, కళాశాల ప్రిన్సిపాల్ గోవర్ధన్రెడ్డి, సందీప్, రవి, విద్యార్థులు పాల్గొన్నారు.



# పాపహరేశ్వరాలయానికి రూ,3,68,500 ఆదాయం



**దిలావర్‌పూర్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

మండలంలో అత్యంత ప్రాచీన ప్రాశస్త్యం గల శ్రీమాతాన్నపూర్ణ కదిలి పాపహరేశ్వరాలయానికి ఆలయ ప్రాంగణంలోని దుకాణాల ద్వారా రూ. 3,68,500 ఆదాయం సమకూరింది. ఆలయ ప్రాంగణంలో ఏడాది పాటుగా కొబ్బరికాయలు, పూజా సామగ్రిని విక్రయించేందుకు మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు విక్రయించేందుకు రూ. 2,04,000, కిరాణ, పూజా సామగ్రి దుకాణానికి రూ. 1,64,500 సమకూరింది. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ రంగు రవికిషన్ గౌడ్, ఆలయ ఈవో భూమయ్య, జూనిమర్ అసిస్టెంట్ జాదవ్ మాధవరావు పాటిల్, ఆలయ కమిటీ చైర్మన్ నార్వాడి వెంకట్రావు పాటిల్, నాయకులు సింధే దత్తురాం, జాదవ్ మారుతీరావు, మల్లాజీ, సాయినాథ్, ఆలయ అర్చకులు పంచాక్షరి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

### అర్హులైన ప్రతి లబ్ధిదారునికి

# సంక్షేమ పథకాలు

### జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే




**ఆసిఫాబాద్, జనవరి 21 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీలో జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే పునరుద్ఘాటించారు. ప్రజల దగ్గర నుండి సంక్షేమ పథకాలపై అభిప్రాయ సేకరణ సర్వేకు సంబంధించి ఆసిఫాబాద్ మండలం బాబాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో డిఆర్డిఓ దత్తారావుతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రైతు భరోసా కింద సాగు భూములకు మాత్రమే భరోసా మొత్తాన్ని అందజేయడం జరుగుతుందని తెలిపారు. రాళ్లగుట్టలు, వెంచర్లు, ప్లాట్లు లాంటి భూములను గుర్తించడం జరిగిందన్నారు. భూమిలేని నిరుపేదలు గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 రోజులపైగా పని చేసిన కుటుంబాలను గుర్తించడం జరిగిందని వీరికి సంవత్సరానికి 12,000 చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రతి ఇంటికి అధికారులు సర్వే చేయడం జరిగిందని వివరించారు. దీని ప్రకారం అర్హులైన వారిని గుర్తించడం జరిగిందన్నారు. అర్హులైన వారి జాబితాను గ్రామసభలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చదివి వినిపించడం జరుగుతుందని ఏదైనా అభ్యంతరాలు ఉంటే ప్రజలు తెలియజేయాలన్నారు. వాటిని సభలో నమోదు చేసి క్షేత్రస్థాయిలో మరోసారి అటువంటి వాటిపై సర్వే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. లబ్ధిదారుల జాబితాలో తమ పేరు లేదని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జాబితాలో లేని వారు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెల్ లో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రోహిత్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.